వినతిపత్రాలు తీసుకుంటున్న అధికారులు

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

ఇనుగుర్తి, ఫిబ్రవరి 13 : విద్యుత్ వినియోగదారుల సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని వరంగల్ రీజినల్ టీఎస్ ఎన్‌పీడీసీఎల్ చైర్మన్ కే తిరుమలరావు ఆదేశించారు. మంగళవారం మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్ ఉపకేంద్రంలో డీఈ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లోకల్ కోర్టులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యుత్ సమస్యలకు సంబంధించి వినియోగదారులు అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి రశీదు పొందాలన్నారు. అయినా సమస్య పరిష్కారం కాకపోతే వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేయాలని, ఎలాంటి ఫీజు ఉండదన్నారు. అక్కడికి వెళ్లడానికి వీలు కాకపోతే తపాలా, ఈ మెయిల్, వాట్సాప్, ఆన్‌లైన్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పీడీసీఎల్ వరంగల్ ఫైనాన్స్ మెంబర్ చరణ్‌దాస్, ఇండిపెండెంట్ మెంబర్ నరేందర్, ఎస్ఏవో సంతోష్, ఏడీసీ శ్రీనివాస్, ఏఏవో రమేశ్, ఏఈలు శశిధర్, రాజు పాల్గొన్నారు.

లైంగికదాడి నిందితుడి అరెస్టు

డోర్నకల్ , ఫిబ్రవరి 13 : లైగింకదాడి కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు మంగళవారం సీఐ ఉపేందర్‌రావు తెలిపారు. సీఐ కథనం ప్రకారం... ఈ నెల 7న వెన్నారం, బూర్గుపాడు గ్రామాల మార్గమధ్యంలో డోర్నకల్ మండలానికి సురేశ్ అనే వ్యక్తి గార్ల మండలానికి చెందిన ఓ యువతిపై లైంగికదాడికి పాల్పడ్డాడు. సురేశ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

పెద్దవంగర, ఫిబ్రవరి 13: విద్యార్థులు పాఠశాల దశలోనే పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ ఎం శ్రీనివాస్ సూచించారు. జిల్లాస్థాయి జమాండ్లపల్లి ఉన్నత పాఠశాలలో జరిగిన ఇంగ్లిష్ నాటికల పోటీల్లో పెద్దవంగర ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయస్థానం నిలిచారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులు ఎండీ అప్సర్, ఎస్ చక్రిత, కే మేఘన, ఎడవల్లి ఐసు, తిమ్మిడి సాయికుమార్, ఉపాధ్యాయుడు తాఖీపాషాను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

టౌన్ సీఐగా పెండ్యాల దేవేందర్

మహబూబాబాద్, ఫిబ్రవరి 13: మహబూబాబాద్ టౌన్ సీఐగా పెండ్యాల దేవేందర్ బాధ్యతలు మంగళవారం చేపట్టారు. గతంలో ఇక్కడ పని చేసిన సీఐ యడ్లపల్లి సతీశ్ వరంగల్ కమిషనరేట్‌లోని హనుమకొండకు బదిలీపై వెళ్లారు. మల్టీజోన్-1లోని వరంగల్ కమిషనరేట్‌లో వేకెన్సీ రిజర్వుడ్‌గా ఉన్న పెండ్యాల దేవేందర్‌కు మహబూబాబాద్ టౌన్ సీఐగా బాధ్యతలు అప్పగించగా, దేవేందర్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలన్నారు. శాంతిభద్రతలను కాపాడడంతోపాటు ప్రజలకు మెరుగైన సేవలు అందజేయాలని సూచించారు.

నల్లగొండకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

పెద్దవంగర : నల్లగొండ సభకు తరలి వెళ్తున్న బీఆర్ఎస్ మండల నాయకులు

తొర్రూరు, ఫిబ్రవరి 13 : కృష్ణా జలాల న్యాయమైన హక్కులను కాపాడేందుకు ఆ నదిపై కట్టిన ప్రాజెక్టులను కేఆర్ఎంబీకీ ప్రభుత్వం అప్పగించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ తలపెట్టిన చలో నల్లగొండ బహిరంగ సభకు తొర్రూరు మండలం, మున్సిపల్ కేంద్రం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మండలం నుంచి సుమారు 300 మంది నాయకులు, తొర్రూరు మున్సిపాలిటీ నుంచి సుమారు వంద మంది ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాల్లో బయల్దేరి వెళ్లారు. గ్రామాల నుంచి వాహన శ్రేణిని మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, తొర్రూరు మున్సిపల్ కేంద్రం నుంచి వెళ్లిన వాహనాలను పట్టణ అధ్యక్షుడు రామిని శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య జెండా ఊపి ప్రారంభించారు. ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్, విశ్వకాంత్, నాయకులు కాలూ నాయక్, వెంకటరమణ, కుమార్, భిక్షపతి, మురళి, రమేశ్, వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, కుర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కురవి నుంచి వెళ్లిన నాయకులు

కురవి: నల్లగొండ సభకు మండలం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. నాయకులు నామ సైదులు, బత్తుల వెంకన్న, లింగ్య తండా(బీ) మాజీ సర్పంచ్ గుగులోతు రాంలాల్, నాగేశ్వరరావు, ఐతం వేంకటేశ్వర్లు, బాలవర్ధన్, సుభాశ్, తదితరులు సభకు వెళ్లినవారిలో ఉన్నారు.

పెద్దవంగర నుంచి భారీగా..

పెద్దవంగర : నల్లగొండ సభకు మండలంలోని అన్నిగ్రామాల నుంచి బీఆర్ఎస్ నేతలు ఆర్టీసీ బస్సులు, సొంత వాహనాల్లో తరలివెళ్లారు. పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, నేతలు సోమనర్సింహారెడ్డి, సుధీర్‌కుమార్, వెంకన్న, సత్యనారాయణ, మల్లికార్జునాచారి, శ్రీనివాస్, వెంకట్రామయ్య, సోమన్ననాయక్, వీరన్న యాదవ్, పటేల్‌నాయక్, భాస్కర్‌రావు, భీమానాయక్, హరీశ్‌యాదవ్, షర్ఫొద్దీన్, అనుదీప్, భిక్షపతి, అనిల్ తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

చిన్నగూడూరు నుంచి..

చిన్నగూడూరు : నల్లగొండలో జరిగిన కేసీఆర్ సభకు మండలంలోని గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో చెక్కల శ్రీనివాస్, కారుపోతుల శంకర్, నల్ల అంజి, మూల శ్రీనివాసరెడ్డి, జక్కుల మల్లయ్య, శీలం వెంకన్న, సూరబోయిన యాకన్న, శ్రీశైలం, అశోక్, ఉప్పలయ్య, వెంకన్న, వెంకటేశ్ పాల్గొన్నారు.

చిన్నగూడూరు, తొర్రూరు, కురవి మండలాల నుంచి నల్లగొండలో కేసీఆర్ సభకు తరలి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు

మున్సిపల్ బడ్జెట్‌పై మాట్లాడుతున్న చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

రూ.31 కోట్లతో బడ్జెట్

- ఏకగ్రీవంగా ఆమోదించిన కౌన్సిలర్లు
- మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి

మహబూబాబాద్, ఫిబ్రవరి 13 : మహబూబాబాద్ మున్సిపాలిటీలో 2024-25 సంవత్సరానికి రూ.31 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మంగళవారం మహబూబాబాద్ మున్సిపాలిటీలో చైర్మన్ రామ్మోహన్ రెడ్డి అధ్యక్షతన 2024-25 సంవత్సరానికి బడ్జెట్‌ను కే ప్రసన్నారాణి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీపీఐ ఫ్లోర్ లీడర్ అజయ్‌సారథిరెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరా సరిగ్గా జరగడం లేదన్నారు. ఇంటర్నల్ రోడ్లు అభివృద్ధితోపాటు జంక్షన్ల సుందరీకరణను వేగవంతం చేయాలని చైర్మన్, కమిషనర్ల దృష్టికి తీసుకెళ్లారు. గ్రీన్ ల్యాండ్ స్థలాలను ప్రత్యేక కమిటీ వేసి రక్షించాలని కోరారు. అనంతరం 24, 18, 9 వార్డుల కౌన్సిలర్లు పలు సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. బీఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ చిట్యాల జనార్దన్ మాట్లాడుతూ... 100 ఫీట్ల రోడ్డులో రెసిడెన్సియల్ అనుమతులు పొంది కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్నారని, వాటిని నిలిపివేయాలన్నారు.

మున్సిపల్ వైస్ చైర్మన్‌కు నిరసన సెగ

బడ్జెట్ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫరీద్‌కు నిరసన సెగ తగిలింది. ఫరీద్‌కు వ్యతిరేకంగా 29 మంది కౌన్సిలర్లు సంతకాలు చేసిన తీర్మానాన్ని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌కు అందజేశారు. పూర్వాపరాలు పరిశీలించిన అనంతరం ఫరీద్‌పై వేటువేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఫరీద్‌పై వేటు వేస్తే మున్సిపల్ వైస్ చైర్మన్‌గా సీనియర్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, 24వ వార్డు కౌన్సిలర్ మార్నేని వెంకన్న ఎన్నుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఫరీద్ వ్యక్తిగత చర్యలు సరిగ్గా లేవని కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానాన్ని పెట్టారు. తదుపరి చర్యలు కలెక్టర్ తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంది.

ఉపాధ్యాయుల ఉదారత

మృతిచెందిన విద్యార్థుల కుటుంబాలకు చేయూత

తొర్రూరు, ఫిబ్రవరి 13 : అమ్మాపురం గ్రామంలో ఈతకు వెళ్లి ప్రాణాలు కోల్పోయిన గంధం యాకూబ్, కిన్నెర జంపయ్యకుటుంబాలకు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఆర్థికంగా ఆదుకొని ఉదారతను చాటుకున్నారు. యాకూబ్ గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 6వ తరగతి చదువుతుండగా, జంపయ్య మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్నాడు. యాకూబ్ కుటుంబీకులకు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఉపాధ్యాయుల బృందం పక్షాన రూ.13వేల నగదు, పాఠశాలలో పనిచేస్తున్న కొలుపుల వీరన్న కుమారుడు కొలుపుల వినయ్ పక్షాన రూ.10వేలు కలిపి మొత్తం రూ.23వేల నగదును పాఠశాల హెచ్ఎం తుమ్మ వెంకటేశ్వర్లు సమక్షంలో యాకూబ్ తల్లిదండ్రులకు అందజేశారు. ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న జంపయ్య కుటుంబీకులకు ఉపాధ్యాయుల బృందం ఆధ్వర్యంలో హెచ్ఎం మురళీకృష్ణ సమక్షంలో రూ.10వేల నగదు, క్వింటా బియ్యాన్ని తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరన్న, మంజుల, రాజాబేగం, సరిత, నాగమల్లయ్య, తస్లీ మా, సంగీత, విజయ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు హరికృష్ణచారి, వెంకన్న, రత్నశేఖర్, శ్రీనివాస్, రమేశ్, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, ధనలక్ష్మి, సుగుణమ్మ, హేమలత, యాకూబీ తదితరులు పాల్గొన్నారు.

యాకూబ్ తల్లిదండ్రులకు నగదు అందిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

అవగాహన కల్పిస్తున్న అశోక్

కురవి(సీరోలు), ఫిబ్రవరి 13: విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో నర్మద, సైకాలజిస్ట్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికి పండ్ల అశోక్ అన్నారు. చదువు సామాన్యుడిని సైతం అత్యంత శక్తివంతుడిగా మారుస్తుందన్నారు. మంగళవారం సీరోలు మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో హెచ్ఎం చైతన్య అధ్యక్షతన, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో 'బేటీ బచావో- బేటీ పడావో' కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రేరణ సదస్సులో వారు మాట్లాడారు. తాత్కాలికమైన సమస్యలతో జీవితానికి చరమాంకం పాడొద్దని, ఆత్మహత్యలకు చేరువ కావద్దని సూచించారు. మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ అరుణ, ఫైనాన్షియల్ లిటరసీ బాధ్యురాలు సంధ్యారాణి, మల్టీ టాస్క్ స్టాఫ్ రాకేశ్, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, సీరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, చింతపల్లి పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంధత్వ నివారణే లక్ష్యంగా పని చేయాలి

మహబూబాబాద్, ఫిబ్రవరి 13 : చిన్నారుల్లో అంధత్వ నివారణే లక్ష్యంగా పని చేయాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ విజయ్‌కుమార్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక గుమ్ముమూరు అంగన్‌వాడీ సెంటర్‌లో 9 నెలల చిన్నారుల నుంచి ఐదేళ్ల పిల్లల వరకు విటమిన్ ఏ సొల్యూషన్‌ను అందజేసి మాట్లాడారు. నెలకు ఒకసారి తొమ్మిది నెలల నుంచి ఐదేళ్ల వరకు పిల్లలకు విటమిన్ ఏ టానిక్‌ను తాగించాలని చెప్పారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్‌కుమార్, మహబూబాబాద్ పట్టణ ఆరోగ్య విస్తరణ అధికారి ఓబిలిశెట్టి రామకృష్ణ, సిస్టర్ విజయకుమారి, పద్మ పాల్గొన్నారు.

'అవినీతిని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం'

బయ్యార, ఫిబ్రవరి 13 : బయ్యారం సొసైటీలో అవినీతిని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బయ్యారం సహకార పరపతి సంఘంలో రూ.54లక్షలు అవినీతి జరిగిందని కొందరు డైరెక్టర్లు కావాలని రాజకీయ దురుద్దేశంతో ఆరోపణలు చేస్తున్నారని, ఆధారాలు తీసుకొస్తే తానే రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. బయ్యారం సొసైటీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేశానన్నారు. తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ సొసైటీని అప్రతిష్ట పాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలో జరిగే మహాసభలో రైతుల ముందే నిజానిజాలు తేలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్, భిక్షం, భాస్కర్, నాగమణి పాల్గొన్నారు.

కేజీబీవీలో తనిఖీలు

డోర్నకల్, ఫిబ్రవరి 13: డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని రాజుతండా కేజీబీవీని మంగళవారం హైదరాబాద్ సమగ్ర శిక్ష బృందం తనిఖీ చేసింది. తరగతి గదులు, హాస్టల్‌ను పరిశీలించడంతో పాటు విద్యార్థుల ప్రతిభను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. సంపత్, అనూష, శ్రుతి, పాఠశాల ప్రత్యేక అధికారి మున్నీ పాల్గొన్నారు.

మేడారం ట్రస్ట్‌బోర్డు సభ్యుడిగా అశోక్

గంగారం, ఫిబ్రవరి 13: మేడారం సమ్మక్క- సారమ్మల జాతర నేపథ్యంలో ప్రభుత్వం ట్రస్ట్ బోర్డును నియమించింది. ఇందులో గంగారం మండలం మడగూడెం గ్రామానికి చెందిన యాప అశోక్‌కు సభ్యుడిగా ఎంపికయ్యారు. తన ఎంపికకు సహకరించిన మంత్రి సీతక్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రత్యేకాధికారులకు సహకరించాలి

- మార్కెట్ ధర ప్రకారం రైతులకు పరిహారం చెల్లించాలి
- చిన్నముప్పారానికి బస్సు సౌకర్యం కల్పించాలి
- మండల సభలో సభ్యులు

మండల సభలో మాట్లాడుతున్న ఎంపీపీ మాధవి

నెల్లికుదురు, ఫిబ్రవరి 13 : గ్రామాల్లో నియమించిన ప్రత్యేకాధికారులకు ప్రతి ఒక్కరూ సహకరించి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, జడ్పీటీసీ మేకపోతు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో మంగళవారం ఎంపీపీ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణంలో భాగంగా ఆలేరు, నర్సింహులగూడెం, చిన్నముప్పారం గ్రామాల రైతుల భూములు తీసుకున్నారని, నష్ట పరిహారం చెల్లింపుల్లో రైతులకు అన్యాయం జరిగిందని నర్సింహులగూడెం ఎంపీటీసీ సభ దృష్టికి తీసుకెళ్లారు. ఖమ్మం తదితర ప్రాంతాల్లో బాధిత రైతులకు ఎకరాకు రూ. 20లక్షల నుంచి రూ.25లక్షలు చెలిస్తుంటే నెల్లికుదురు మండలంలోని మాత్రం రూ.5లక్షల నుంచి రూ.10లక్షలు ఇస్తున్నారని అన్నారు. మార్కెట్ ధర ప్రకారం రైతుల భూములకు పరిహారం చెల్లించాలని కోరారు. గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీకాలం ముగిసినందున ఒక్కో ఎంపీటీసీకి తమ పరిధిలోని జీపీల్లో పాలన హోదాను కల్పించాలని ఎంపీటీసీలు ప్రభుత్వాన్ని కోరారు. రాజులకొత్తపల్లి, ఆలేరు, చిన్నముప్పారం గ్రామాలకు రోడ్లు ఉన్నా బస్సు నడవడం లేదని, దీంతో ఉచిత బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోలేకపోతున్నామన్నారు. తక్షణమే బస్సు నడిపించాలని కోరారు. అనంతరం జడ్పీటీసీ, ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేశ్, తహసీల్దార్ రాజు, ఏవో నెలకుర్తి రవీందర్‌రెడ్డి, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్

పరీక్షను ప్రారంభిస్తున్న ఎస్సై సంతోష్‌రావు

డోర్నకల్, ఫిబ్రవరి 13 : విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎస్సై సంతోశ్ రావు అన్నారు. మంగళవారం ఆయన డోర్నకల్ జడ్పీహెచ్ఎస్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్టు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి పోటీ పరీక్షల్లో పాల్గొని ప్రతిభ మెరుగుపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నర్సింహారావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెలోత్ సాయి, ఎస్ఎఫ్ఐ మండల ఇన్‌చార్జి సూర్యప్రకాశ్, సీఐటీయూ మండల కార్యదర్శి దాసరి మల్లేశం, జిల్లా సహాయ కార్యదర్శి సింహాద్రి, సందీప్, దీక్షిత్ పాల్గొన్నారు.

వరిలో యాజయాన్య పద్ధతులు పాటించాలి

దంతాలపల్లి, ఫిబ్రవరి 13 : వరిపంటలో రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని పెద్దముప్పారంలో మంగళవారం వరి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం రైతు వేదికలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. వరి పంటలో జింక్ లోపం, అగ్గి తెగులు, కాండం తొలిచే రెక్కల పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

మార్కెట్ ఎదుట మిర్చి రైతులు ఆందోళన

మార్కెట్ ఎదుట ధర్నా చేస్తున్న రైతులు

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 13 : మిర్చి కాంటాల్లో ఆలస్యం అధికారులు ఆలస్యం చేస్తున్నారని మంగళవారం సాయంత్రం మహబూబాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఎదుట రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. మార్కెట్‌కు మిర్చి తెచ్చి నాలుగు రోజులైనా కాంటాలు పెట్టడంలేదని, మార్కెట్ అధికారులను అడిగితే ఏ మాత్రం పట్టించుకోవటం లేదన్నారు. మార్కెట్‌కు వచ్చిన మిర్చి బస్తాల్లో వ్యాపారులు కొన్నింటికి మాత్రమే మంచి ధర నిర్ణయించి, మిగతా వాటికి తక్కువ రేటు పెట్టడం సరికాదన్నారు. ఖమ్మం, వరంగల్ మార్కెట్లలో మిర్చికి రూ.21వేల నుంచి రూ.22 వేల దాకా ధర పలుకుతుండగా, మహబూబాబాద్ మార్కెట్‌లో రూ.18 వేలు, రూ.19 వేలు మాత్రమే పెడుతున్నారని అన్నారు. రైతులకు న్యాయం చేయాలని ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. టౌన్ పోలీసులు రైతులకు నచ్చచెప్పడంతో ఆందోళన విరమించారు.

కో ఆప్షన్ పదవికి రాజీనామా

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 13: మున్సిపాలిటీ పాలకవర్గంలో మైనార్టీ నుంచి ఎన్నికైన కోఆప్షన్ సభ్యురాలు ఎం అనితా రాణి రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని మున్సిపల్ కమిషనర్‌కు అందజేశారు.

వ్యక్తి ఆత్మహత్య

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 13 : కుటుంబ కలహాలతో ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల శివారులో మంగళవారం జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. లక్ష్మాతండాకు చెందిన మూడు కిషన్ (40) ట్రాక్టర్ నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కొన్ని రోజులుగా భార్యాభర్తల మధ్య తగాదాలు జరుగుతున్నాయి. మనస్తాపం చెందిన కిషన్ సోమవారం రాత్రి ఇంట్లో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. మృతుడు కిషన్‌కు భార్య శారద, కొడుకు, కూతురు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్‌కు ఆరు ఎగ్జిబిట్లు

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 13 : 2022-23 విద్యా సంవత్సరానికి జిల్లా నుంచి ఇన్‌స్పైర్‌కు ఆరు ఎగ్జిబిట్లు ఎంపికయ్యాయని జిల్లా విద్యా శాఖ అధికారి రామారావు మంగళవారం తెలిపారు. జిల్లా స్థాయి ప్రదర్శనలో 65 ఎగ్జిబిట్లను ఆన్‌లైన్ ద్వారా పంపగా, న్యాయ నిర్ణేతలు ఆరు ఎగ్జిబిట్లను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారని అన్నారు. ఎగ్జిబిట్లను తయారు చేసిన పీ నిఖిల్, ఏ ఐశ్వర్య, రాందీక్షిత్, గోపీచంద్, భానుప్రియ, కార్తీక్‌ను జిల్లా సైన్స్ అధికారి అప్పారావు అభినందించారు.

కుష్ఠు నివారణపై అవగాహన

గార్ల, ఫిబ్రవరి 13 : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం విద్యార్థులకు కుష్ఠు వ్యాధి నివారణపై డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ ఎల్లయ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, SHAIK AKBAR ALI, S/o. SHAIK FAREETH (New name), previously called SHEIK AKBAR ALI, S/o. SHEIK FAREETH (Old name), R/o.: H.No. 19-11-239/1, Shambhunipet, Khila Warangal(M), Warangal Dist-506005, Telangana, India and solemnly declare. NTW-00

CHANGE OF NAME

I, EMMADI SATEESH KUMAR (Old Name), S/o. EMMADI DASU, R/o. 2-8-277/1, Waddepally, Hanmakonda Dist.- 506370, T.S., India., Have Changed My Name as SATHEESH KUMAR.E. (New Name), S/o. EMMADI DASU. NTW-5690

వ్యవసాయ భూమి అమ్మబడును

12ఎ|| తరి పొలము, 10ఎ|| రాగడి, వీటికి నీటి సౌకర్యం కలదు. ముస్త్యాలపల్లి గ్రామం, నడికూడ మం||, హనుమకొండ జిల్లా. ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908 NTW-323212

PLOT FOR SALE

1089 గజముల ప్లాట్, సర్వే నెం. 187, L.R.S. కూడా కట్టబడినది. దర్గా గ్రామం, కాజీపేట మండలం, ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908 NTW-323213

LOANS

వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార, ప్రాపర్టీ కొరకు అతి తక్కువ వడ్డీతో రుణాలు ఇప్పించబడును. Cibil అవసరం లేదు. NPA కూడా దరఖాస్తు, హన్మకొండ. సెల్: 8790379618. NTW-5689

WANTED

హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899. NT-319437

CHANGE OF NAME

I, KONA RATHNAMALA (New Name), previously called KONBOINA RATHNAMALA (Old Name), R/o. H.No. 2-5-615, Choti Masjid, Subedari, Hanumakonda Dist.-506001, T.S., India. and solemnly declare.

CHANGE OF NAME

I, KONA SRIKAR (New Name), previously called KONBOINA SRIKER (Old Name), R/o. H.No. 2-5-615, Choti Masjid, Subedari, Hanumakonda Dist.-506001, Telangana State, India. and solemnly declare.

CHANGE OF NAME

I, KONA SRIKAR, S/o. KONA PRABHAKAR (New Name), previously called KONBOINA PRABHAKAR (Old Name), R/o. H.No. 2-5-615, Choti Masjid, Subedari, Hanumakonda Dist.-506001, Telangana State, India. and solemnly declare.

CHANGE OF NAME

I, KONA KALPANA (New Name), previously called KONBOINA KALPANA (Old Name), R/o. H.No. 2-5-615, Choti Masjid, Subedari, Hanumakonda Dist.-506001, Telangana State, India. and solemnly declare.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగ